# V.V. LAKSHMINARAYANA GARU VISITED THE GDC-SRISAILAM PROJECT -21-09-2023

Former CBI JD Srisailam Project Alumni Association Chairman VV Lakshminarayana visited the local government degree college on Thursday and asked everyone to participate in the Diamond Jubilee celebrations to be held in the month of October. The teaching team also wants to cooperate with each and every student who has studied locally. On this occasion, the principal of the college, Dr. Pe Hussain Basha, honoured Chairman Lakshminarayana with a shawl on behalf of the faculty. Faculty and non-faculty teams participated in this programme.





# డిగ్రీ కళాశాలను సందర్శించిన సిబిఐ మాజీ జెడి లక్ష్మీనారాయణ

## - కళాశాల అధ్యాపక బృందం ఆధ్వర్యంలో ఘన సన్మానం

**శ్రీశైలం, సెప్టెంబర్ 21(జనవాదం)**

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సిబిఐ మాజీ జెడి,శ్రీశైలం ప్రాజెక్టు పూర్వ విద్యార్థుల సంఘం చైర్మన్ వి.వి.లక్ష్మీనారాయణ గురువారం సందర్శించారు.అక్టోబర్ నెలలో నిర్వహించే డైమండ్ జూబ్లీ వేడుకల్లో అందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.స్థానికంగా చదువుకున్న ప్రతి ఒక్క విద్యార్థి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అందుకు అధ్యాపకు బృందం కూడా సహకరించాలన్నారు.అక్టోబర్ 28, 29 తేదీల్లో ఓపండగ వాతావరణం తరహాలో డైమండ్ జూబ్లీ వేడుకలను నిర్వహించటానికి అందరూ తమ తోడ్పాటు అందించాలన్నారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి. హుస్సేన్ భాష ఆదేశాల మేరకు అధ్యాపక బృందం తరపున స్పోస చైర్మన్ లక్ష్మీనారాయణను శాలువతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బుచ్చయ్య, అధ్యాపక బృందం నిర్మల,పద్మ, మహేశ్వరరెడ్డి,పూర్ణేశ్వర్ రెడ్డి, రాజన్న,శివనాగిరెడ్డి,బాలు,శర్మ, షాహిదా,కళ్యాణి,అధ్యాపకేతర బృందం తదితరులు ఉన్నారు.





# NATIONAL TEACHERS DAY -05-09-2023

Bharat Ratna Dr. Sarvepalli Radhakrishnan's birth anniversary was organised at the local government degree college. The college principal, Dr. P. Hussain Bhasha, presided over the program. The principal said that the relationship between teacher and students is great, and Sarvepalli Radhakrishna is an inspiration to many. S. Maheshwar Reddy said that Radhakrishnan's services to the education sector as the Vice President and President of India were reminded of his services to the country. The principal of the college was felicitated. Faculty members Dr. Padma, Siva Nagireddy, Balu, Purneshwar Reddy, Kalyani, Shahida, Sharma, and students participated in the programme.






# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

## - ప్రిన్సిపల్ డాక్టర్ పి.హుస్సేన్ భాషను సన్మానించిన ఉపాధ్యాయ బృందం

**శ్రీశైలం, సెప్టెంబర్ 5(జనవాదం)**

భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు ప్రిన్సిపాల్ డాక్టర్ పి.హుస్సేన్ భాషా ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ..గురువు,శిష్యుల అనుభందము చాలా గొప్పదని, గురువులకు సర్వేపల్లి రాధాకృష్ణ స్ఫూర్తి అని వివరించారు. అనంతరం కళాశాల రాజనీతి శాస్త్ర అధ్యాపకుడు ఎస్.మహేశ్వర రెడ్డి మాట్లాడుతూ రాధాకృష్ణ విద్యారంగానికి చేసిన సేవలు, భారత ఉపరాష్ట్రపతిగా, రాష్ట్రపతిగా దేశానికి చేసిన సేవలను గుర్తు చేశారు.తదుపరి కళాశాల ప్రిన్సిపాల్ ని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ పద్మ, శివనాగిరెడ్డి,బాలు,పూర్ణేశ్వర్ రెడ్డి, కళ్యాణి,షాహిదా,అధ్యాపకేతర బృందం,విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# SRI GURAJADA APPARAO JAYANTHI – 21-09-2023

Sri Gurujada Apparao's birth anniversary was celebrated in the local government degree college. The program was presided over by Dr. P Hussain Bhasha, Principal of the college. In this meeting, Telugu teacher Dr. K Rajanna Garu said that Gurjada Apparao was a great social reformer who said that country means Mattikadoi, country means people. The teaching faculty participated in this program.




"Virtuous persons and fruit — laden trees
But fools and dry sticks break because they do not bend."
—"Chanakya"
ప్రభుత్వ డిగ్రీ కళాశాల శ్రీశైలం ప్రాజెక్టు
తెలుగు అధ్యయనశాఖ
గురజాడ అప్పారావు జయంతి
౨౧/౦౯/౨౦౨౩

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా గురజాడ అప్పారావు జయంతి

## - తెలుగు శాఖ అధ్యాపకులు డాక్టర్ కె.రాజన్న ఆధ్వర్యంలో కార్యక్రమం

**శ్రీశైలం, సెప్టెంబర్ 21(జనవాదం)**

శ్రీశైలం ప్రాజెక్టు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురజాడ అప్పారావు జయంతిని తెలుగు శాఖ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు.కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.హుస్సేను భాష అధ్యక్షతన జరిగిన సమావేశంలో తెలుగు అధ్యాపకులు డాక్టర్ కె. రాజన్న మాట్లాడుతూ..దేశమంటే మట్టికాదోయ్..'దేశమంటే మనుషులోయ్'అని వెలుగెత్తి చాటి చెప్పిన గొప్ప సంఘసంస్కర్త గురజాడ అని తన రచనాలను సామాన్య ప్రజలకు కూడా అర్థమయ్యేరీతిలో రచించారని ఆయన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మహేశ్వరరెడ్డి,బాలు,శర్మ,కళ్యాణి విద్యార్థినీవిద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

